క్లుప్తంగా

సూపర్ మార్కెట్ తనిఖీ

మహదేవపూర్: మండల కేంద్రంలోని ఓ సూపర్ మార్కెట్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. ఈ షాపులో అధిక మొత్తంలో బియ్యం దిగుమతి చేసుకున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. షాపులోని సీసీ ఫుటేజిని పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించలేదని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సతీష్ తెలిపారు.

నియామకం



ఏటూరునాగారం: బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గడ్డం శ్రీధర్‌ను నియమిస్తున్నట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాయికంటి పరమేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై ఉన్న నమ్మకంతో ప్రధాన కార్యదర్శి ఎన్నిక చేసినందుకు నాయకులు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

భూపాలపల్లి రూరల్: ప్రజాప్రతినిధుల కోరం లేకపోవడంతో మంగళవారం నిర్వహించాలిస్న మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

వైద్య పరీక్షలు



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. 87 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 39 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు ములుగు ఏరియా ఆస్పత్రికి పంపించినట్లు భవ్యశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా వంగ రవి



ములుగు రూరల్: జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో పాఠశాల నుంచి అత్యుత్తమ క్రీడాకారులను అందించినందుకుగాను గురుకుల పాఠశాల పీఈటీకి ఉత్తమ వ్యాయమ ఉపాధ్యాయుడి గౌరవం దక్కింది. ఈ మేరకు మంగళవారం మండలంలోని జాకారం సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు వంగ రవి రాష్ట్ర స్థాయి అవార్డును గురుకులం సెక్రెటరీ నవీన్ నికోలస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పాఠశాల ప్రతిభను రాష్ట్ర స్థాయికి చేర్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు రవి, విద్యార్థులపు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యా దగిరి, ఉపాధ్యాయులు పిచ్చిరెడ్డి, శ్రీదర్‌రావు, రామ్‌రెడ్డి, సత్యం, రాజ్‌నాయక్, బాలకృష్ణ, రా ంచందర్, వినయ్ కుమార్, కుమారస్వామి, మమత, మహేష్ తదితరులు అభినందించారు.

సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



రేగొండ: మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి, పక్కన ఎమ్మెల్సీ సారయ్య

రేగొండ: సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లె, రేగొండ గ్రామాలలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద యాత్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. భూపాలపల్లిలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ, పీఏసీఎస్ చైర్మన్ విజన్‌రావు, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, తిరుపతి, సుధాకర్ నాయకులు ఉమేష్ గౌడ్, కోలేపాక భిక్షపతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

కొత్తపల్లిగోరి మండలంలోని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా రాష్ట్ర యువజన నాయకుడు సాంబారి సాయికుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పల్లెలు, పట్టణాలను సమగ్రంగా అభివృద్ధి చేసిన పార్టీకి ప్రజలంతా అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మటిక సంతోష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్ సర్పంచ్‌లు పాతపల్లి సంతోష్, చందు, ఐలయ్య ఎంపీటీసీలు హమీద్, కుమార్, రమేష్ నాయకులు బండి కిరణ్, నీలాంబరం, సామ్రాట్, అమ్ముల రాజయ్య, కిరణ్, సుమన్, తిరుపతి, మోహన్‌రావు, శంకర్, రాజు, నవీన్, వెంకటేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం మండలంలోని ఉద్యమకారులంతా శక్తివంచన లేకుండా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేసి భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగురవేయడం కోసం బార్డర్‌లో సైనికునివలే పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతం కోసం పట్టుదలగా పనిచేసే గులాబీ క్యాడర్ నియోజకవర్గంలో ఉందని, బీఆర్ఎస్ క్యాడర్ గ్రూపులుగా విడిపోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రతిపక్షాల డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి దేశాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వైఖరిని ఎండగట్టి, సబ్బండవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముల్కలపల్లి సర్పంచ్ చదువు అన్నారెడ్డి పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు



రేగొండ: బైక్ ర్యాలీలో గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు

గెలిపిస్తే మంత్రిగా తిరిగి వస్తా..

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క



వెంకటాపురం(ఎం): మాట్లాడుతున్న సీతక్క

వెంకటాపురం(ఎం): రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తనను గెలిపిస్తే మంత్రిగా తిరిగి వచ్చి అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే, అభ్యర్థి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపూర్, రామారావుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, బుర్గుపేట, రామకృష్ణాపూర్, ఆనందపూర్, పట్వారిపల్లి, లక్ష్మీదేవిపేట గ్రామాల్లో సీతక్క ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చి బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేసి రూ.కోట్లు ఖర్చు చేసిన ములుగులో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు నాయిని భరత్ సీతక్కకు మద్దతు పలికి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు మల్లాడి రాంరెడ్డి, మండలాధ్యక్షుడు చెన్నోజు సుర్యనారాయణ, నాయకులు బండి శ్రీనివాస్, మిల్కూరి అయిలయ్య, జంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలి

గోవిందరావుపేట: సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా కార్యాదర్శి గనపాక సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని బుస్సాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలెం యాదగిరి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క తరఫున మండల నాయకుడు ఎర్రబెల్లి మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నర్సయ్య, లక్ష్మణ్, గీకురు భాగ్య, సరిత, నాగమణి, భాగ్య, నజీర్ పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య సమక్షంతో చైతన్య ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు ఎండి మైమూద్ ఆధ్వర్యంలో 70 మంది మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి నూతనంగా చేరిన వారిని సోమయ్య పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు తూడి భగవాన్‌రెడ్డి, నర్సింహారావు, సంపత్, శివ, నూకల రాజేష్, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



వెంకటాపురం(కె): జెండా ఎగురవేస్తున్న ఓడబలిజ నాయకులు



వాజేడు: మాట్లాడుతున్న నాయకులు

వెంకటపురం(కె): మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు ఓడబలిజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వవహించారు. మండలంలోని వీఆర్‌కేపురం గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలో ఓడబలిజలు జెండా ఎగరవేసి స్వీట్లను పంచుకొని వేడుకలు నిర్వహిచుకున్నారు. ఈ సందర్భంగా ఓడబలిజ సంఘం రాష్ట్ర నాయకుడు డర్ర దామోదర్ మాట్లాడుతూ.. ఓడబలిజలు రాష్ట్రంలోని గోదావరి పరివాక ప్రాంతాలైన ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి జిల్లాల్లో ఎక్కువగా జీవిస్తున్నారన్నారు. వీరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. ఇక నైన ఓడబలిజలను గుర్తించి వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మల్లయ్య, వెంకన్న, బద్ది రాంబాబు, నాగేంద్రబాబు, రవి, మల్లికార్జున, బొల్లె మల్లయ్య, మల్లికార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార జెండా ఆవిష్కరణ

వాజేడు: మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో మంగళవారం మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం నాయకులు మాట్లాడుతూ.. మత్స్యకారులు అందరం ఐక్యంగా సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు.

వివేక్‌పై ఈడీ దాడులు హేయం



మాట్లాడుతున్న కిరణ్, నాయకులు

కాటారం: దళిత పారిశ్రామికవేత్త వివేక్ వెంకటస్వామిపై ఈడీ దాడులు చేయడం హేయనీయమైన చర్య అని మాల జేఏసీ ఉత్తర తెలంగాణ కన్వీనర్ పీక కిరణ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించి ఇలాంటి దాడులకు పురిగొల్పుతుందని ఆరోపించారు. వివేక్, అతని అనుచరులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో ఏకకాలంలో ఐటీ, ఈడీ దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు బుర్రి శివరాజు, దాసరి రమేష్, వావిళ్ల రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

కన్నాయిగూడెం: మండలంలోని చర్లపల్లికి చెందిన సయ్యద్ సాబిర అనే మహిళ కొంత కాలంగా రొమ్ము కేన్సర్‌తో బాధపడుతోంది. ఆమెకు ఉన్న రెండు ఎకరాల భూమిని అమ్మికూడా వైద్యానికి ఖర్చు చేసిన నయంకాలేదు. నిరుపేద కుటుంబం, భర్త లేడు దీంతో వైద్య ఖర్చుల కోసం దాతల సాయం కోరింది. దీంతో ముప్పనపల్లి గ్రామానికి చెందిన సహయ నిధి గ్రూపు సభ్యులు స్పందించి ఆమెకు రూ.20 వేలను అబ్బు సతీష్ ఆధ్వర్యంలో హైదారాబాదులో వైద్యం పొందుతున్న సయ్యద్‌సాబిరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బు వంశీ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారు చేస్తే చర్యలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రమ్ములు

వెంకటాపురం(కె): గుడుంబా తయారు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ తెలిపారు. మండల పరిధిలోని పాత్రాపురం గ్రామ శివారుల్లో గుడుంబా తయారు చేస్తున్న డ్రమ్ములను పోలీసులు ధ్వంసం చేసి బెల్లంపానకాన్ని పారబోశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పాత్రాపురం గ్రామ శివారుల్లోని అటవీ ప్రాతంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అటవీ ప్రాతంలో గుర్తు తెలిపయని వ్యక్తులు 25 డ్రమ్ముల్లో తయారు చేసుకున్న 800 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించినట్లు తెలిపారు. గుర్తించిన డ్రమ్ములను బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసిన విక్రయించిన నేరమని అన్నారు.

చేయూత



నగదు అందిస్తున్న యూనియన్ సభ్యులు

వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్‌నగర్‌కు చెందిన భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి జిల్లా ప్లంబర్స్ అసోషియేషన్, శానిటరీ షాపుల యజమానులు కలిసి రూ.51 వేల ఆర్థిక సాయం అందించారు. సంఘం సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా కలిసికట్టుగా ముందుకువస్తామని అధ్యక్షుడు ఊకంటి కిరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీను తెలిపారు.

సమాచారం ఇవ్వండి



పోస్టర్లను అతికిస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని మొరుమూరు, బొల్లారం, బిజినేపల్లి గ్రామాల్లో మావోయిస్టుల ఫొటోలతో ఉన్న పోస్టర్లను వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం అతికించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఫొటోలో ఉన్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

- రూ 2.50 లక్షల ఆస్తి నష్టం



అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇల్లు

మంగపేట: మండలంలోని కమలాపురంలో సినిమాహాల్ వీధి ప్రాంతానికి చెందిన వేమ సాంబశివరావు అనే వ్యక్తికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత కుటుంబం తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సాంబశివరావులు రాత్రి బయటకు వెళ్లి వచ్చి తన ఎలక్ట్రిక్ బైక్ ఇంటిలో ఉంచాడు. ఇంటి వెనుకాల ఇటీవల నిర్మించిన నూతన గృహంలో కటుంబ సభ్యులతో నిద్రిస్తున్న క్రమంలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో అకస్మాత్తుగా మంటలు వచ్చి ఇంటికి అంటుకున్నాయి. దీంతో ఇంటిలోని గృహోపకరణ వస్తువులు, వ్యవసాయానికి వినియోగించే వాటర్ టూబ్‌లు, డబుల్ కాట్ మంచాలు తదితర విలువైన వస్తువులతో పాటు ఎలక్ట్రిక్ బైక్ సైతం పూర్తిగా కలి బూడిదైంది. ఎలక్ట్రిక్ వాహనం షార్ట్ సర్క్యూట్ జరుగడం వల్లనే అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని తెలిపారు. అగ్నిప్రమాద సంఘటనా స్థలాన్ని ఆర్ఐ కుమారస్వామి మంగళవారం పరిశీలించి సుమారు రూ 2.50 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేశారు.

బీరన్న గుడికి విరాళం



చెక్కు అందజేస్తున్న దాతలు

మొగుళ్లపల్లి: బీరన్న గుడి నిర్మాణంతో పాటు స్థల సేకరణకు మండల కేంద్రానికి చెందిన ఎర్రబెల్లి జనార్దన్‌రావు జ్ఞాపకార్థం అతడి సతీమణి భారతి, సోదరులు పున్నంచందర్‌రావు, కోటేశ్వరరావు బీరమ్మ గుడి నిర్మాణానికి విరాళంగా లక్ష 116 రూపాయలు అందజేశారు. గొల్ల కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న, యాదండ్ల మొండయ్య, బాషిక కుమారసస్వామి, బోయిని రవి, రాస ఐలయ్య, బోయిని తిరుపతి, బండారి మల్లేశం, బోయిని కుమారస్వామి, శ్రీనివాస్, రవి, సాయిలు, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డను గెలిపించండి..

- మంత్రి సత్యవతి రాథోడ్



ములుగు: మాట్లాడుతున్న మంత్రి సత్యవతి



ఎస్ఎస్ తాడ్వాయి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాగజ్యోతి

ములుగు/ములుగు రూరల్: ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ములుగు అభ్యర్థిగా నిలబడిన పేదింటి బిడ్డ బడే నాగజ్యోతిని గెలిపించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. రాష్టాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఉన్న ఎమ్మెల్యే చేసింది ఏమి లేదని అన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చందా కుమారస్వామి, దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ సతీమణి రమాదేవి పాల్గొన్నారు.

ములుగు: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నియోజవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముదిరాజ్ మహాసభ నాయకులు పోచంపల్లి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో 40వేలకు పైచిలుకు ముదిరాజ్‌ల ఓట్లు ఉన్నాయని పూర్తి స్థాయిలో నాగజ్యోతకి ఓట్లు పడేవిధంగా చూస్తామని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుగు ఏర్ల వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర ధరంసింగ్, రాజునాయక్, సర్పంచ్ రాజయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: నియోజకవర్గ అభివృద్ధి బడే నాగజ్యోతితోనే సాధ్యం అవుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 6, 7వ వార్డులో దాదాపు వంది మంది పార్టీలో చేరగా లక్ష్మీనర్సింహారావు ఆహ్వానించారు. మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీసలీం, ఎంపీపీ విజయ నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, రాంనర్సయ్య, ఎంపీటీసీ కుమ్మరి స్వప్నచంద్రబాబు, నాయకులు ప్రదీప్‌రావు, కిరణ్, బోజారావు, రఘు, చిన్ని పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆదేశాలతో అశోక్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం బుట్టాయిగూడెం గ్రామ అధ్యక్షుడు సునార్కని సుధాకర్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంక అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో కేసీఆర్, ములుగులో బడే నాగజ్యోతి గెలువాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావిరి పద్మ, పార్టీ సీనియర్ నాయకులు కావిరి చిన్నకృష్ణ, కావిరి సంతోష్, ఆకుల నరేష్, వెంకటయ్య, జనగం సమ్మయ్య, మహేష్, సంతోష్, వెంకటేష్, చంటీ, రాజబాబు, లక్ష్మీపతి, భిక్షపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ పులి కల్యాణ్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకుడు శివరాజ్ అధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి సమక్షంలో జిల్లా కేంద్రంలో పార్టీలో చేరారు.

నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టొద్దు



భూపాలపల్లి రూరల్: ఓటు అభ్యర్థిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి



చిట్యాల: ప్రచారం చేస్తున్న నాగపూరి రాజమౌళి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లి రూరల్: అవినీతి నాయకుల చేతిలో నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టవద్దని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్‌నగర్, శాంతినగర్ వార్డుల్లో బీజేపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. ఓటు శక్తితో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే కీర్తిరెడ్డి గెలుపును కోరుతూ.. బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సుభాస్‌కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు, మండల రఘునాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, కొరె సుధాకర్, ఊరటి మునిందర్, కరివేద మనోహర్, భాస్కర్, లోకేష్, బోరం రాజయ్య, రాజ్ కుమార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, పాలొన్నారు.

రేగొండ: కమలం గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే భూపాలపల్లిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దమ్మన్నపేట, రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, దామరంచపల్లి గ్రామాలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, గాలీఫ్, రాకేష్, పాల్గొన్నారు.

కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

చిట్యాల: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి మహిళ అభ్యర్థికి అవకాశం కల్పించి గెలిపించాలని అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం ప్రధాని నరేంద్రామోదీ కట్టుబడి ఉన్నారని తెలిపారు. మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, గొరిశె కుమార్, మాచర్ల రఘు, శ్రీపెల్లి అనిల్, మైదం శ్రీకాంత్, పెరుమాండ్ల రాజు, సదానందం, జగదీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.